5.5.1995 శుక్రవారం 12 పేజీలు సంపుటి 67 సంచిక:18 విడిప్రతి:రూ2.00లు

Phone: 27354 Regd. No. HNL 18

# జమీన్‌రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు    సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి


మనీ ఫైనాన్స్

మా ద్వారా రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, బ్యాంకు ఉద్యోగులకు మరియు వ్యాపారస్థులకు 12, 18, 36 నెలల వాయిదాలలో 'మనీ ఫైనాన్స్' సౌకర్యము ఏర్పాటు చేయబడును.

సూర్యలోక్ ఫైనాన్షియర్స్

మండపాలవీధి ( మండపం ప్రక్కవీధి)
నెల్లూరు. ఫోన్ : 31711, 31303


## రోశయ్య పేరుకూ గ్రహణం!

# పరిహాసం పాలైన పిసిసి!

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కరువై దిక్కులేని అనాథగా తయారైంది. ఇటీవలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే మైనారిటీ వ్యక్తిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసి మైనారిటీ వర్గాల అభిమానం పొందాలని ప్రధాని పివి నరసింహా రావు ఎన్నికల ముందు కమాలుద్దీన్ అహమ్మద్‌ను పిసిసి అధ్యక్షుడుగా నియమించారు. అయ్యగారి ప్లాను కాస్తా తిరగ బడటంతో కమాలుద్దీన్ వైరాగ్యంతో ఢిల్లీ విమానం ఎక్కేశారు. తనకు పిసిసి ముళ్ల కిరీటం వద్దని, గతంలో వున్న కేంద్ర మంత్రి ఉద్యోగమే తిరిగి ఇవ్వాల్సిందిగా ఆయన పివి నరసింహా రావును వేడుకున్నారు. అప్పటి నుంచి పేరుకు పిసిసి అధ్యక్షుడు కమాలుద్దీనే అయినా అధ్యక్షుడి పాత్ర నిర్వహణ కరువై పోయింది. పండుగలకు, పబ్బాలకు, జాతీయ ఉత్సవాలకు గాంధీ భవన్‌లో జెండా ఎగరేయటానికి మాత్రం హాజరవుతూ మిగిలిన రోజుల్లో ఢిల్లీనే అంటి పెట్టుకొని వుంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని పునరుజ్జీవింప జేసి తిరిగి అధికారం వైపుకు పార్టీని నడిపించే వ్యక్తికి పిసిసి అధ్యక్ష పదవి కట్ట బెట్టాలని రాష్ట్రంలోని చిన్నా చితకా నాయకుల నుంచి సీనియర్ల వరకు పి.వి. గారితో మొరపెట్టు కున్నారు. అయితే పి.వి. మాత్రం తన

### పివి చిద్విలాసం మాత్రం మానలేదు!

సహజమైన నాన్చుడు ధోరణితో వ్యవహరిస్తూ పిసిసి అధ్యక్షుడి నియామకాన్ని వాయిదా వేస్తూ వస్తున్నారు. అన్ని విషయాల్లో మాదిరిగానే పిసిసి విషయంలో కూడా రాష్ట్ర కాంగ్రెస్‌లోని వివిధ ముఠాలు మల్లగుల్లాలు పడుతున్నాయి. నిత్య అసమ్మతి నేత డాక్టర్ రాజశేఖర రెడ్డి తన గ్రూపు వాడికే పిసిసి పీఠం కట్ట బెట్టాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ గ్రూపులో రాజశేఖర రెడ్డి మినహా మరో నాయకుడికి ఆ మాత్రం అర్హత లేక పోవటంతో వై.ఎస్.నే పిసిసి పీఠాధిపత్యానికి రంగంలో నిలిపారు. మరో పక్క బిసి నినాదంతో రాజ్యసభ సభ్యుడు వి. హనుమంత రావు తిరిగి పిసిసి రథాన్ని ఎక్కాలని తాపత్రయ పడుతున్నాడు. గతంలో తన అభ్యర్థిని పిసిసి అధ్యక్షుడిగా చేయాలని మంకు పట్టు పట్టిన మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర రెడ్డి ప్రస్తుతం మధ్యే మార్గంగా మాజీ మంత్రి కె. రోశయ్యను పోటీకి నిలబెట్టారు. ఒక వైపు ముంచుకొస్తున్న వై.ఎస్. ముప్పు నుంచి తప్పుకునేందుకు మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన రెడ్డి కూడా కోట్ల వారి పాటకే వంత పాడి రోశయ్యను వెనకేసుకు వస్తున్నారు. రోశయ్య అన్ని విధాలా పిసిసి పీఠానికి తగిన అభ్యర్థి కానీ కులం బలం చాలదని, పార్టీలో కూడా చాలా మందికి రోశయ్య పట్ల వ్యతిరేకత వుందని ఆయన ప్రత్యర్థి వర్గాలు, ముఖ్యంగా వై.ఎస్. ద్రోణం వర్గాలు పివి వద్దకు రాయబారం నడిపాయి. దీంతో రోశయ్య పేరుకు కూడా అసమ్మతి గ్రహణం పట్టింది "నొప్పించక, తానొవ్వక తిరుగుటే ధన్యమన్న" సిద్ధాంతానికి తలొగ్గి పివి గారు ఈ విషయాన్ని అభిప్రాయ సేకరణ పేరుతో తన మీద నుంచి వదిలించు కోవాలని చూస్తున్నారు. పార్టీ కార్యదర్శి శ్రీ జనార్దన పూజారిని రాష్ట్రానికి పంపి,

కొరవ 10 పేజీలో

### గ్లోబల్ బిజినెస్ లీడర్‌గా నెల్లూరు పిల్లవాడు!




అమెరికన్ ప్రభుత్వం చేత "గ్లోబల్ బిజినెస్ లీడర్" అన్పించుకొన్నారు మన ఎస్‌ఆర్‌కె తనయుడు జగన్మోహన రెడ్డి; పసి వయస్సులో అతడికి ప్రపంచ గుర్తింపు సంపాదించి పెట్టిన పరిశ్రమ వివరాలు 2 పేజీలో చదవండి-నం.


డా. శ్రీధర్‌రెడ్డి యురాలజీ క్లినిక్

16-1198/1, (రవి చిన్నపిల్లల ఆసుపత్రి వీధి), పొగతోట, నెల్లూరు. ఫోన్:24388

ఎండోస్కోపితో చేయు శస్త్ర చికిత్సలు (పెద్ద ఆపరేషన్ లేకుండా)

- మూత్ర నాళమును లైటు ద్వారా పరీక్షించుట. మరియు దానిలోని అడ్డంకులు తొలగించుట (Cystoscopy)
- ఎండోస్కోపి ద్వారా ప్రొస్టేట్ గ్రంధిని తొలగించుట (TURP)
- అన్ని రకముల కిడ్నీరాళ్లకు శస్త్ర చికిత్స
- పుట్టుకతో వచ్చు మూత్రకోశ వ్యాధులకు శస్త్రచికిత్సలు (Congenital Mal Formations - Surgeries)

Impotency Surgeries

నిజామ్స్ హాస్పిటల్, హైదరాబాద్ మరియు పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌నందు విశేష అనుభవము గడించారు.

డా. పి. శ్రీధర్ రెడ్డి M.S., DNB, (URO)
మూత్రపిండ వ్యాధుల శస్త్ర చికిత్స నిపుణులు



గత నాలుగు సంవత్సరాలుగా ఇంటర్మీడియట్ స్థాయి విద్యాబోధనలో విశేష గుర్తింపు పొందిన సంస్థ

డా॥ సి.వి. రామన్ జూనియర్ కళాశాల

★ కేవలం పాఠ్యాంశాలకేకాక క్రమశిక్షణకు కూడా సమాన ప్రాధాన్యతను ఇస్తున్న ఏకైక సంస్థ.

★ జూనియర్ ఇంటర్ మొదటి సంవత్సరం చేరగోరు విద్యార్థినీ విద్యార్థులకు ప్రవేశ పరీక్ష: 22-5-95న జరుగును.

★ చేరగోరువారు 20-5-95 లోగా పేరు నమోదు చేసుకొనవలెను.

సీనియర్ ఇంటర్ క్లాసులు ప్రారంభమైనవి.

సీనియర్ ఇంటర్ నందు చేరగోరువారు వెంటనే సంప్రదించవలెను.

పూర్తి వివరములకు దిగువ చిరునామాలో సంప్రదించండి.

సరస్వతినగర్, దర్గామిట్ట, నెల్లూరు - 3, Ph:28977

ROOPA ADS, Ph:23883.

# ఆడవాళ్ళ ఆవేశం చూసి కలెక్టర్ విస్తుపోయారు!

సారా వ్యతిరేక ఉద్యమ సాఫల్యం తరువాత నెల్లూరు జిల్లాలో మహిళా సంఘాలు పటిష్ట పర్చాయి. పెరుగుతున్న ఉద్యమం వల్ల వివిధ సంఘాల మధ్య సమన్వయం ఏర్పడి తరచు సమావేశమవడం జరుగుతుంది. గత మూడు మాసాలుగా జిల్లాలో 52 కట్నం వేధింపు సంఘటనలు, 14కు పైగా అత్యాచారాలు, గుర్తు తెలియని నలుగురు స్త్రీల శవాలు దొరకడం, ఇద్దరు బాలికలు అపహరణ కావడం జిల్లా మహిళల మనసులను కలచి వేశాయి. గత రెండు వారాలుగా ఈ సంఘటనలు మరింత హెచ్చు పెరిగి పోవడం వల్ల జిల్లాలోని మహిళా సంఘాలంతా [illegible] 28 తేదీ కలెక్టరేట్‌ను ముట్టడించాయి. జిల్లాలోని మహిళా చైతన్యాన్ని ఇంతకు మునుపు మాటల్లో విని వున్న కొత్త కలెక్టర్ డాక్టర్ ప్రేమ్‌చంద్ తన కార్యాలయానికి వందలాదిగా వచ్చిన మహిళలను చూసి విస్తుపోయారు.

మహిళా నాయకురాళ్లు జిల్లాలో ఇటీవల జరిగిన ఒక్కొక్క సంఘటనను కలెక్టర్‌కి వివరించి, తీసుకొన్న చర్య ఏమిటని నిలదీశారు. ఈ మూడు నెలల కాలంలో 17కు పైగా వరకట్న హత్యలు జరిగినా పోలీస్ శాఖ ప్రతిస్పందించ లేదని కలెక్టర్‌కు వివరించారు. టౌన్‌లో ప్రదర్శిస్తున్న అల్లుడా .. మజాకా చిత్రంలో మహిళా లోకానికి తలవంపులైన ఘట్టం వుందని ఆ చిత్రానికి సెన్సార్ సర్టిఫికెట్ వున్నప్పటికీ సినిమా టోగ్రఫీ చట్టం క్రింద జిల్లా మెజిస్ట్రేట్ కున్న ప్రత్యేకాధికారాలతో ఆ దృశ్యాన్ని తొలగించాలని కోరారు. మరో థియేటర్ వారు టౌనంతా అశ్లీల పోస్టర్లు అతికిస్తున్నారని వీటి పై చట్ట పరమైన చర్యలు తీసుకోమన్నారు. మహిళల సమస్యలను సాధ్యమైనంత వరకు పరిష్కరించ గలనని కలెక్టర్ చెప్పి వచ్చిన వారిని శాంత పరిచారు. ఈ కార్యక్రమానికి మహిళా నాయకురాళ్లు వి. ఉషారాణి, రెహనా బేగం, డాక్టర్ కె. రాజమ్మ, ఎం. భవానమ్మ, అహమ్మదాబాద్ నుంచి వచ్చిన సామాజిక పరిశోధన కేంద్రం కార్యకర్తలు షబనా, నీలా, ఎలిజిబెత్ నాయకత్వం వహించారు.

## నెల్లూరు సంగతులు

## ముగ్గురు కవులను సాక్షాత్కరింప జేసారు!

నెల్లూరు సాహిత్య సదస్సు తిక్కవరపు రామిరెడ్డి 104 జయంతిని పురస్కరించుకొని మహాకవులు విశ్వనాథ - జాషువా - దువ్వూరి రామిరెడ్డిల కవితా

[illegible] 11 పేజీలో

> **నవ్వు+ ఏడుపు**
>
> - 'రసిక'
>
> నవ్వేవాణ్ణి
> ఉల్లాసంగా, ఆనందంగా;
> ఏడ్చేవాణ్ని
> అంతరాంతరాలు కలుక్కు మనగా;
> ఒకప్పుడు చలన చిత్రాలు చూస్తూ
> తెరపై జీవనసారాంశం కదలగా గంటూ-
> నేడూ
> నవ్వుతున్నాను
> భళ్లుమని;
> ఏడుస్తున్నాను
> గొల్లుమని;
> ఇప్పటి సినిమాలు ఒక సినిమాలా అని?!
> ఇప్పటి నటులు ఒక నటులా అని?!

# నెల్లూరు న్యాయమూర్తులకు పుట్టిల్లు!

నెల్లూరు జిల్లాలో పేరుగాంచిన న్యాయ మూర్తులకు న్యాయవాదులకు పుట్టిల్లని హై కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ రెడ్డప్ప రెడ్డి చెప్పారు. 29 తేదీ బార్ అసోసియేషన్ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించా రాయన. ఆమంచర్ల సుబ్బు కృష్ణరావు, తుములూరు శివరామయ్య పంతులు, అన్నారీ, మాలకొండయ్యలను స్మరిస్తూ న్యాయవాదిగా వుంటూ రాజకీయాల్లో కొనసాగిన మాజీ స్పీకర్ రెబాల దశరథ రామిరెడ్డి విలక్షణు డన్నారు. ప్రస్తుతం హై కోర్ట్‌లో నెల్లూరు జిల్లాకు చెందిన ముగ్గురు న్యాయమూర్తులుగా వున్న సంగతిని న్యాయవాదులకు గుర్తు చేసారు. లోక్ అదాలత్ ద్వారా కోర్టుల్లో పెండింగ్ కేసుల్ని పరిష్కరించు కోమని సలహా యిస్తూ, లోక్ అదాలత్‌ల తీర్పులకు చట్టబద్ధత కల్పించ మన్నారు. జస్టిస్ రెడ్డప్ప రెడ్డిని పట్టణ

**జస్టిస్ రెడ్డప్ప**

న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పివి రమణా రెడ్డి సభకు పరిచయం చేసారు. ఈ మేడు మరణించిన న్యాయవాదులు గోపాలరెడ్డి, కె. నారాయణ రావు, ఎస్. రంగనాథం చిత్ర పటాలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. సభకు ముందు నిర్మాణంలో వున్న కోర్టు భవనాలను న్యాయమూర్తి సందర్శించి పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు.

## కృష్ణంరాజా యువసేన ఆధ్వర్యంలో చలివేంద్ర

హరనాథ పురం ఒకటవ వీధిలో రాష్ట్ర కృష్ణంరాజా యువసేన చలివేంద్రాన్ని ఏర్పాటు చేసింది. దీన్ని 30వ వార్డు కౌన్సిలర్ నూల్లూరు దేవరాజులు ప్రారంభించారు.


# సంస్మరణ



నిర్యాణం 6.5.1993

మా అభివృద్ధికి కారకుడు - మంచి మనిషి - వితరణ శీలి

తిక్కవరపు చంద్రమోహన్ రెడ్డి గారు

జగదేవిపేట - నెల్లూరు జిల్లా

మమ్మువీడి దైవసన్నిధి చేరి
రెండు సంవత్సరాలయినది

ఆ దివ్యమూర్తికి శ్రద్ధాంజలి ఘటిస్తూ

ద్వితీయ వర్థంతి 6.5.95 తేది

వారిని సంస్మరిస్తూ

తిక్కవరపు నీరజమ్మ - భార్య

మరియు కుటుంబసభ్యులు

# నెల్లూరు ముచ్చట్లు

విలక్షణుడు

## జనార్దన రెడ్డి

మాజీ ముఖ్యమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్దన రెడ్డి 12 తేది నెల్లూరు వస్తారు. ఎప్పుడు తిరిగి వెళ్లేది ఇంకా తెలియదు.

## చక్కెర మంత్రి

చక్కెర మంత్రి శ్రీ నల్లపరెడ్డి ప్రసన్న కుమార రెడ్డి 29 తేది నుంచి 2 తేది వరకు జిల్లాలో పర్యటించి వెళ్లారు. మద్రాసు నుంచి విస్కీ బ్రాందీలు స్మగ్లింగ్ చేసే కేసు విషయంలో తన పై యూత్ కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలకు ఆయన సక్రమంగా సమాధానాలు ఇవ్వలేదు. కొడవలూరులోనే, విడవలూరులోనే ఒక సభ పెట్టి అవన్నీ దుష్ప్రచారాలేనని, వాటిని నమ్మవద్దని ప్రజలను అభ్యర్థించారు.

## మునిసిపల్ మత్తు వదిలింది

నెల్లూరు మునిసిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు వారం రోజుల నుంచి టౌన్‌లో అక్రమంగా నిర్మితమౌతున్న పలు అంతస్తుల షాపింగ్ కాంప్లెక్సుల పై దాడి చేస్తున్నారు. శ్లాబులు పగులగొట్టి, పిల్లర్ల పై గల ఇనుప కమ్ములను గ్యాస్ కట్టర్లతో తెగ నరుకు తున్నారు. టౌనంతా అలజడిగా వుంది.

ఎన్నికలకు ముందు ప్లానులు, గీనులు లేకుండా ఇళ్లు, వాణిజ్య సముదాయాలు నిర్మించు కునేందుకు అధికారులు అనధికారికంగా అనుమతించారు. ఎన్నికైన కౌన్సిల్ లేక పోవడంతో వారిది ఇష్టా రాజ్యమై పోయింది. లక్షలకు లక్షలు లంచాలుగా స్వీకరించారు. నడివీధిలోకి చొచ్చుకొని వచ్చి భవంతి కట్టినా కళ్లు మూసుకున్నారు. మరీ విచ్చలవిడై పోయింది.

రెండు వారాల క్రితం జమీన్‌రైతులో ఈ పట్ట పగలు దోపిడీ పై విమర్శ రావడంతో శ్రీ ఆనం వివేకానంద రెడ్డి కొరడా ఝుళిపించ నట్లున్నారు. కౌన్సిల్‌లో కూడా దీని పై చర్చ జరిగింది. ఇన్‌ఛార్జి కమీషనర్ శ్రీ రామసుబ్బా రెడ్డి స్థిర నిర్ణయం తీసుకున్నారు. ఫలితం - సిబ్బంది పార, పలుగు చేత పట్టుకొని వీధిన పడటం!

భవన యజమానులు ఛైర్మన్ పైన, కౌన్సిలర్ల పైన చాలా ఒత్తిడి తెస్తున్నారు. రకరకాల పలుకుబడులు ప్రయోగిస్తున్నారు. కాని వివేకానంద రెడ్డి ఉపేక్షించు కోవడం లేదు. అధికారుల నిర్ణయాలలో జోక్యం చేసు కోవడం లేదు. ఫ్లోన్‌హౌస్ పేట, ఎబిఎం హై స్కూలు, దర్గామిట్టలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ సమీపంలో కొన్ని భవంతుల నిర్మాణం నిలిపి వేశారు. శ్లాబులు పగుల గొట్టారు.

ఈ అక్రమ నిర్మాణాలు నిలిపి, వారందరి చేత ప్లానులు సమర్పింప జేసుకొని, ఫీజులు కట్టిస్తే మునిసిపాలిటీకి కనీసం పాతిక లక్షల రూపాయల ఆదాయం వెంటనే వస్తుందని అంచనా. అధికారులు ఒక లక్షో, రెండు లక్షలో లంచాలకు కక్కుర్తి పడి టౌన్‌లో ప్లానింగ్ అనేది లేకుండా చిందర వందర చేయడంతో పాటు లక్షల ఆదాయం మునిసిపల్ ఖజానాకు చేరకుండా గండి కొడుతున్నారింత కాలం. వాటన్నింటినీ సమర్థ వంతంగా నివారించ గలిగే రాజకీయ నిర్ణయం తీసుకున్నందుకు వివేకానంద రెడ్డిని అభినందించాలి. ఒత్తిడులు, పలుకుబడులు, ప్రలోభాలకు లొంగకుండా ధనవంతుల ఆగ్రహానికి గురయ్యే నిర్ణయాలు తీసుకోవడం సాధారణ విషయం కాదు.

వివేకానంద రెడ్డి మునిసిపల్ పరిపాలనలో చేపట్టిన మరొక ప్రధాన కార్యక్రమం ఇళ్ల పన్నుల వసూలు. టౌన్‌లో కొన్ని కోట్ల రూపాయల ఇళ్ల పన్ను వసూలు కాకుండా నిల్చి పోయి వుంది. అధిక భాగం సంపన్నుల నుంచే బాకీలు వుండడం విశేషం. వీధి దీపం వెలిగించడానికి, రోడ్డులో గుంటకు గంపెడు మట్టి చల్లడానికి కూడా డబ్బు లేదని అంగలార్చే మునిసిపాలిటీ లక్షలకు లక్షలు పన్నుల బాకీలు వసూలు చేయకుండా కాలక్షేపం చేయడం అన్యాయం. వివేకానంద రెడ్డి ఇప్పుడు దీనిపైన దృష్టి కేంద్రీకరిస్తున్నారు. సక్రమంగా పన్నులు వసూలు చేస్తే, డబ్బుకు తడుము కోవలసిన అగత్యం వుండదని ఆయన అంచనా. గాంధీనగర్ పరిసరాలలో 30 లక్షలు, హరనాథ పురం వీధులలో 20 లక్షలు, కొండాయ పాళెం కాలనీలలో 15 లక్షలు పన్నులు బాకీలు వున్నట్లు తేలిందట. ఈ లెక్క ప్రకారం టౌనంతా కలసి ఎన్ని కోట్లు బాకీలు ఏర్పడి వుంటాయి?

అయితే, ప్లాన్ లేదని కట్టిన భవంతి కూలగొట్టినా, నిక్కచ్చిగా వ్యవహరించి ఇళ్ల పన్నులు దండినా జనం తిట్టేది ఛైర్మన్‌నే! వాటికి సహించి వ్యవహరించాలంటే చాలా సహనం కావాలి; తిట్లను దీవనలుగా భావించే మొరటు తనం కావాలి. అవి రెండూ వివేకానంద రెడ్డి ఎంత వరకు సంతరించు కొంటాడో వేచి చూడాలి.

మునిసిపల్ అధికారుల కౌన్సిల్ ఏర్పడక ముందు 12 కోట్ల వ్యయం అంచనాతో ఒక బడ్జెట్ రూపొందించి వున్నారు. ఇందులో 60 శాతం జీతాలకు, 25 శాతం నిర్వహణ ఖర్చులకు సరిపోతున్నది. అభివృద్ధి పనులకు కేవలం రెండు కోట్లు కేటాయించారు. అందులో బాక్స్ డ్రైన్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు, స్థల సేకరణ, మంచినీటి సరఫరా పరికరాల కొనుగోలు. స్పెషల్ కాంపొనెంట్ ప్లాన్ పనులకు కోటి సరిపోతున్నది. రోడ్లు, డ్రైన్లు ఇతర పౌర సౌకర్యాల కల్పనకు మిగిలేది చాలా కొంచెం. అయితే ఈ బడ్జెట్‌ను ప్రక్కన బెట్టి, ఇళ్ల పన్నులు అధికంగా దండడం ద్వారా అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున చేపట్టాలని ఛైర్మన్ ఆలోచన. ఆ ప్రయత్నం ఫలించాలని ఆకాంక్షిద్దాం!

## కొత్త ఆర్‌డిఒ

నెల్లూరు ఆర్‌డిఒ శ్రీ జనార్దన రెడ్డిని బదలీ చేసి, హైదరాబాదు నుంచి కుమారి టి.కె. శ్రీదేవిని నియమించారు. కుమారి శ్రీదేవికి ఇది తొలి పోస్టింగ్. పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా నేరుగా నియామకం పొందిన ప్రతిభా వంతురాలు ఎం.ఎలో గోల్డ్ మెడల్ పొందారట కూడా! పసి వయస్సు - 24 ఏళ్లే! కొత్త కరుకు, కుర్రతనం కలగలిసి యమ చలాకీగా వున్నారామె. వచ్చిన మొదటి వారంలోనే ఎమ్మెల్యేలకు నేరుగా హెచ్చరిక చేశారు. రాజకీయ వత్తిడులకు తాను లొంగనని; బదలీలకు భయపడనని ఖరాఖండిగా తేల్చి చెప్పారు. ఆమెతో నెగ్గుక రావడం తెలుగు ఎమ్మెల్యేలకు కష్టంగానే వుంటేట్లుంది పాపం!

కొరప 7 పేజీలో


## A Big 'THANK YOU' From PRAGATI VIDYALAYA

PRAGATI VIDYALAYA — EQUAL OPPORTUNITY SCHOOL

*While we thank the parents for the tremendous response we have received for the 'Summer Camp', we are proud to say, our admissions are in progress for this academic year.*




**ADMISSIONS OPEN FOR THE ACADEMIC YEAR 1995-96**

**FOR THE FOLLOWING CLASSES.**

| CLASS | | AGE |
|---|---|---|
| ★Play group | - 2.0 | - 2.5 Years age group |
| ★Nursery | - 2.5 | - 3.0 Years age group |

★L.K.G ★U.K.G ★Class I ★Class II

Classess will be upgraded every year.

**APART FROM ACADEMICS**

Sports, Arts, Fine Arts and Cultural Activities are compulsory.

VAN FACILITY WILL BE PROVIDED TO THE STUDENTS

Office timings 9 a.m to 4 p.m.

Contact for further details

Pratyusha B. Reddy,
Director
PRAGATI VIDYALAYA
Behind M.G. Brothers
Redlands, Dargamitta, Nellore.
Tel: (0861) 22044.

PRAGATI VIDYALAYA - THE EQUAL OPPORTUNITY SCHOOL

# మందు పుణ్యాన సినిమాలు మద్రాసుకు వెళ్ళిపోతున్నాయి!

చాలా మంది నిర్మాతలు హైదరాబాద్ నుంచి మద్రాసుకి యూనిట్‌లను తరలించి, మద్రాసులోనే ఎక్కువగా షూటింగ్‌లు జరుపుకుంటున్నారు. బాలకృష్ణ నటించే "మాతో పెట్టుకోకు" చిత్రం షూటింగంతా మద్రాసులోనే జరుగుతున్న విషయం అందరికి తెలిసిందే. బాలకృష్ణ ద్విపాత్రలు నిర్వహించే విజయా వారి "అర్జున విజయం" షూటింగ్ కూడా మద్రాసులోనే. రాయితీల గురించి ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు ఎక్కడా నోరు మెదప నప్పటికి ఎవరికి తోచిన విధంగా వారు ప్రచారం చేసుకుంటూ నిక్షేపంగా చిత్రాలు తీసేస్తున్నారు. మద్రాసులో పనులు చాలా చురుకుగా జరుగుతున్నాయి. పైగా ఖర్చు తక్కువ. నటీ నటులందర్నీ సమీకరించడానికి వీలవుతుంది. ఎన్నో సౌలభ్యా లున్నాయి. చిత్రం క్వాలిటీ బాగా ఉంటుంది. సరే.. కావలసిన వారికి 'మందు' కావలసినంత దొరుకుతుంది. అందుకే అందరూ చాలా హ్యాపీగా ఉంటున్నారు.

### "ఘటోత్కచుడు" ఏమయ్యాడు?

ఇంత వరకు ఏ చిత్రానికి జరగనంతటి శ్రీ పబ్లిసిటీ మనీషా ఫిలిమ్స్ వారి "ఘటోత్కచుడు" చిత్రానికి జరిగింది. డైరెక్టర్ కృష్ణారెడ్డి ఇది వరకటి చిత్రాలు హిట్స్ అవడంచేత, 'ఘటోత్కచుడు' చిత్రానికి మరింత గొప్ప ఎక్స్‌పెక్టేషన్ వచ్చేలా సినిమా వార పత్రికలలో ప్రతివారం వార్తలు వచ్చేలా దర్శక నిర్మాతలు చూసుకున్నారు. కృష్ణారెడ్డిని "బాక్సాఫీస్ ఇండస్ట్రీ" అన్నారు కాని, అనుకున్నదొకటి. 'అయింది మరొకటి. చిత్రం చతికిల బడిం[illegible]

## సినిమా వార్తలు

కొసమెరుపు [illegible] దారులు కొందరు హాహా కారాలు చేస్తున్నారు. 'యమలీల' ఆడినట్లు ఇది ఆడలేదే అని నెత్తిన చేతులు పెట్టేసుకున్నారు. ఎందుకు ఆడలేదో, లోపం ఎక్కడుందో సింహావలోకనం చేసుకోవాల్సిన బాధ్యత దర్శక నిర్మాతలది. ఇందులో చేసిన తప్పులు కొత్త చిత్రంలో చేయకుండా జాగ్రత్త పడితే గట్టెక్కుతారు. "మాయాబజారు" చిత్రం దర్శకుడు దాసరి నారాయణరావు కూడా చిత్ర ప్రకటనల విషయంలో జాగ్రత్త పడాలి. 'ఇటీవల ఒకే పాటలో హీరో సరసన 5గురు హీరోయిన్‌లు నటించడం జరగలేదనే చెప్పాలి' అని మాయాబజారు గురించి ప్రతి సినిమా వార పత్రికలోనూ వ్రాయించుకోవడం వల్ల ఎంత వరకు మేలు జరుగుతుంది? ఎంత వరకు చిత్ర విజయానికి తోడ్పడుతుంది అని ఆలోచించాలి. "ఈ సినిమా రికార్డులు మరీ భద్రాచాల్లా తయారయ్యారు" అని "సాగరకన్య" చిత్ర నిర్మాత బూరుగుపల్లి శివరామకృష్ణ అనడంలో అతిశయోక్తి ఏమీలేదు. [illegible] చిత్రం కూడా ఫాంటసీయే!

### లీజుకిచ్చే హక్కు లేదు

చలన చిత్ర పరిశ్రమాభివృద్ధి సంస్థ, ఫిలిమ్ నగర్ గృహ నిర్మాణ సహకార సమితి వ్యవహారాలలో జరిగిన లొసుగుల పై విచారణ జరుపుతున్న జస్టిస్ రాధాకృష్ణా రావు కమీషన్ ఎదుట చలన చిత్ర పరిశ్రమాభివృద్ధి మేనేజింగ్ డైరెక్టర్ జి. కిషన్ రావు సాక్ష్యమిస్తూ, సంస్థ మాజీ అధ్యక్షుడు ఎం.ఎస్. రెడ్డికి డబ్బింగ్, ఎడిటింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకోడానికి ప్రభుత్వం కేటాయించిన చోట 1,400 చదరపు గజాలు వైశ్యా బ్యాంక్ వారికి కౌలుకిచ్చే హక్కు ఎంత


తరువ 10 పేజీలో



# నెల్లూరు డైరక్టర్ పై తిరుపతి నిర్మాత దాడి!

నెల్లూరీయుడు, డైరక్టర్ పి.ఎన్. రామచంద్ర రావు ఏప్రెల్ 21న తన స్వగృహంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. "లీడర్" చిత్రంలో తన భాగస్వామి అయిన తిరుపతికి చెందిన ఎస్. పద్మనాభ రెడ్డి తన ఇంటి మీద ఏప్రెల్ 19న దాడి చేశారనీ; తన మీద, తన కుటుంబం సభ్యుల మీద దౌర్జన్యం చేశారనీ తెలియజేశారు. "నేను మీకు భాగస్వామిని కాను, ఫైనాన్షియర్‌ను, అంచేత ఇరవై లక్షల రూపాయలను నా దగ్గర అప్పు తీసుకున్నట్లు రాసి ఇవ్వండి" అన్నారట పద్మనాభ రెడ్డి. అదట గొడవకు కారణం.

## ఉత్తరక్రియలు



మా తమ్ముడు

# పెళ్ళకూరు చినసుబ్బారెడ్డి

మక్తాపురం

28.4.95 తేది అకస్మాత్తుగా స్వర్గస్తులైరి.
వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, వారి ఉత్తరక్రియలు
10.5.95 తేది రాత్రి శిలాప్రతిష్ట - నిలుపు
11.5.95 తేది ఉదయం శిలోద్వాసన - రేవు
మక్తాపురంలోని మా స్వగృహమున జరుగును.
బంధుమిత్రులు తెలియగోరుతాము.

-పెళ్ళకూరు పెంచలురెడ్డి, మక్తాపురం

| | |
|---|---|
| భార్య: | అరుణమ్మ |
| వదినె: | మంజుల |
| అత్త-మామ: | కనుపూరు అనసూయమ్మ - సుబ్బారెడ్డి |
| కుమార్తెలు-అల్లుళ్లు: | మన్నెంసుధ - రాఘవేంద్రనాథ్ రెడ్డి |
| | కరేటి గీత - శచీంద్రనాథ్ రెడ్డి |
| | కలికి క్రాంతి - రాజశేఖర్ రెడ్డి |
| చెల్లెళ్లు - బావలు: | పొక్కిరెడ్డి నిర్మల - జయచంద్రా రెడ్డి |
| | మోడెం లీల - శివకోటారెడ్డి |
| అన్నకుమారుడు : | పెళ్ళకూరు చిన్ననరసింహా రెడ్డి |
| సోదరులు: | పెళ్ళకూరు రవీంద్ర రెడ్డి - శైల |
| | పెళ్ళకూరు శేషారెడ్డి |

# NARA

(రెసిడెన్షియల్ & నాన్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి
మరియు EAMCET కోచింగ్)

శ్రీ కస్తూరిదేవి విద్యాలయంనకు ఎదురుగా
24.11.385 - సరస్వతి నగర్. నెల్లూరు - 524 003. ఫోన్: 27755

## బాలురకు - బాలికలకు

## వ్యాను సౌకర్యము కలదు

తెలుగు మరియు ఇంగ్లీషు మీడియంలలో
**Bi.P.C** మరియు **M.P.C.** గ్రూపులలో

డైరక్టర్: డాక్టర్ ఎస్.వి. నరసింహులు, ఎమ్.ఎస్సి., పి.హెచ్.డి.
మాజీ `కోరా' డైరక్టర్

**1995 - 96** విద్యా సంవత్సరంలో జూనియర్ ఇంటర్ మీడియట్ **Bi.P.C** మరియు **M.P.C** గ్రూపులలో ప్రవేశము కొరకు దరఖాస్తులు కోరుచున్నాము. అప్లికేషన్ మరియు ప్రాస్పెక్టస్ కొరకు పై చిరునామాకు రూ. **40.00** మనియార్డరు ద్వారా మాత్రమే **(M.O. Only)** పంపి **15.5.95** నుంచి పొందండి.

### మా కళాశాల ప్రత్యేకతలు

1. గత రెండు దశాబ్దాలుగా విద్యారంగంలో కృషి చేస్తూ రాష్ట్ర స్థాయిలో అత్యున్నత ర్యాంకులను - వేలాది సంఖ్యలో వైద్యులను - ఇంజనీర్లను తయారు చేసిన ఉపన్యాసకుని పర్యవేక్షణ.
2. నిష్ణాతులైన అనుభవశాలురైన ఉపాధ్యాపకులచే శిక్షణ.
3. క్లాసులో విద్యార్థుల సంఖ్య పరిమితం (40 - 50)
4. జూనియర్ ఇంటర్మీడియట్ లోనే థియరీతో పాటు ప్రాక్టికల్స్ మరియు EAMCET కొరకు ప్రత్యేక శిక్షణ.
5. విద్యార్థిలోని నిగూఢమైన ప్రతిభా పాటవాలను వెలికితీసే ప్రత్యేకమైన ప్రేమాభిమానాలతో కూడిన విద్యాబోధన.


Edited, Printed and Published by Nellore Dolendra Prasad at Zaminryot Press, Offset Printing at Nayagara Paper Products (P) Ltd